www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -218 సోమవారం10నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రాబోయే పది రోజులు గజగజే!

**మరింత పెరగనున్న చలి తీవ్రత**

**11-19 తేదీల్లో పలు జిల్లాల్లో 10 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్,**నవంబర్9 ప్రజావినికిడి,**

తెలంగాణలో చలిపులి ఇప్పటికే మొదలైంది. రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పడిపోతున్నాయి. మూడు నాలుగు రోజుల వ్యవధిలోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-20 డిగ్రీల నుంచి 9-13 డిగ్రీల మధ్యకు చేరుకున్నాయి. అయితే, రాబోయే పది రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగబోతుంది. అవును.. నవంబరు 11-19 తేదీల వరకు అనగా రాబోయే పది రోజుల్లో రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉండనుందని తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం ఆదివారం హెచ్చరించింది. ముఖ్యంగా 13-17 తేదీల మధ్య మరింత అధికంగా ఉంటుందని, కొన్ని జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు

మిగతా 2లో.



## సెంటిమెంటా? డెవలప్‌మెంటా?

**'మీట్ ద ప్రెస్'లో సీఎం రేవంత్‌రెడ్డి**

**జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించుకోవాలి**

**జూబ్లీహిల్స్ కేసీఆర్ ఓట్లడగలేదేం**

**రానున్న పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి చేసి చూపిస్తాం**

**కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్నీ ఆపలే**

**గుజరాత్‌కు గులాముగా కిషన్‌రెడ్డి**

**కేటీఆర్‌తో చెడు సావాసాన్ని ఆపాలి**


హైదరాబాద్, **నవంబర్9 ప్రజావినికిడి,**

బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ వ్యాలిడిటీ పీరియడ్ అయిపోయిందన్నారు. ఇదేమీ తాను రాజకీయ విమర్శ కోసం చెబుతున్నది కాదని, ఒకప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న టీడీపీ ఇప్పుడు ఇక్కడ లేకుండా పోయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌తోనే ఆ పార్టీ పని అయిపోతుందన్నారు.

మిగతా 2లో.



## అనారోగ్యమే అసలైన పేదరికం




**ఇంటి వద్దకే ప్రపంచస్థాయి వైద్యం అందించే 'సంజీవని' ప్రాజెక్టు : సీఎం చంద్రబాబు**

**ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే వ్యర్థం...**

**శంకర ఐ కేర్ భవనాన్ని ప్రారంభించిన సీఎం**

**గుంటూరు పెదకాకానిలో శంకర కంటి ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం**

**రాష్ట్రంలోని 5 కోట్ల మంది ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తామని వెల్లడి**

**ఆరోగ్య రంగంలో ఏపీని ప్రపంచానికి రోల్ మోడల్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా**

**అనారోగ్యమే అసలైన పేదరికం అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి**

**శంకర ఫౌండేషన్ సేవలను కొనియాడిన సీఎం.. 30 లక్షల మందికి ఉచిత సర్జరీలు**

గుంటూరు**నవంబర్9 ప్రజావినికిడి,**

గుంటూరు జిల్లా పెదకాకాని వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'శంకర ఐ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని' ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవాళికి, ముఖ్యంగా పేదలకు శంకర ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అద్భుతమని, అమోఘమని ప్రశంసించారు. అవసరమైన వారికి దృష్టిని ప్రసాదిస్తూ ఆ సంస్థ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. స్వామీజీ సమక్షంలో ఈ సూపర్ స్పెషాలిటీ కేంద్రాన్ని ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు తమిళనాడులో స్థాపించిన కంచి పీఠం.. ధర్మం, జ్ఞానం, సేవ అనే మూడు మూల సిద్ధాంతాలపై పనిచేస్తోందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

మిగతా 2లో.





## 'ఒక్క ఛాన్స్' పొరపాటు వద్దు



**: బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు**

**బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**

**అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో అవసరమని వ్యాఖ్య**

**ఏపీలో వైసీపీకి ఛాన్స్ ఇవ్వడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపణ**

**నితీశ్ కుమార్ పాలన కొనసాగాలని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి**

2లో.

## జూబ్లీ బైపోల్‌లో ముగిసిన ప్రచారం

**మూగబోయిన మైకుల మోత, ప్రచార సందడి**

**అమల్లోకి ఎన్నికల ఆంక్షలు%రేపే పోలింగ్**

**సంక్షేమ పథకాలు, అభివృద్ధే నినాదంగాకాంగ్రెస్**

**కాంగ్రెస్ వైఫల్యాలే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం**

**కార్నర్ మీటింగ్‌లతో హోరెత్తించిన పార్టీలు**




## ఏనుగులదాడుల నివారణకు హనుమాన్

**ఏనుగుల సంచారంపై ఎప్పటికప్పుడు సమాచారం**

**150 ఏనుగులకు జియో ట్యాగింగ్: పవన్**

**చిత్తూరు జిల్లాలో 'కుంకీ' కేంద్రం ప్రారంభం**

చిత్తూరు/**నవంబర్9 ప్రజావినికిడి,**

అడవి ఏనుగుల దాడుల నివారణకు అటవీశాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లాలో కుంకీ ఏనుగుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ ప్రాజెక్టు పోస్టర్‌ను ఆవిష్కరించారు. 11 అంశాలతో కూడిన ఈ ప్రాజెక్టు గురించి అటవీశాఖ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటిని ఆసక్తిగా తెలుసుకున్న ఆయన, అటవీ శాఖతో పాటు పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు

మిగతా 2లో.



**5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో**

## మెగా ఆపరేషన్... రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్

**ఏపీ సహా పలు రాష్ట్రాల్లో 81 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్**

**దేశవ్యాప్తంగా 754 కేసుల్లో నిందితులుగా గుర్తింపు**

**మొత్తం రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన ముఠా**

**నిందితుల ఖాతాల్లోని కోట్లాది రూపాయలు ఫ్రీజ్**

**డబ్బును బాధితులకు తిరిగి అందజేస్తామన్న పోలీసులు**



2లో.

# ‘ఒక్క ఛాన్స్’ పొరపాటువద్దు

**: బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ పిలుపు**

**పాట్నానవంబర్9 ప్రజావినికిడి,**

బీహార్ రాష్ట్ర అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే, అక్కడ మరోసారి ఎన్డీయే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండే ‘డబుల్ ఇంజిన్ సర్కార్’తోనే ఇది సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారానికి చివరి రోజైన ఆదివారం నాడు ఆయన పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రస్తుతం బీహార్ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని, ఇలాంటి కీలక సమయంలో ప్రభుత్వ మార్పు జరిగితే మొత్తం ప్రక్రియ గాడి తప్పుతుందని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ తప్పిదాన్ని ఆయన ఉదాహరణగా చూపించారు. “మా రాష్ట్రంలో ‘ఒక్క ఛాన్స్ ఇవ్వండి’ అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చింది. వారు పాలన చేపట్టిన తర్వాత అనేక పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. పెట్టుబడులు ఆగిపోయాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని బీహార్ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి” అని లోకేశ్ హితవు పలికారు.

“బీహార్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చాలా అవసరం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలిసి పనిచేస్తేనే బీహార్ కలలు సాకారమవుతాయి. ప్రస్తుతం అభివృద్ధి అనే విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం సిద్ధంగా ఉంది. ఇది ఆగిపోవాల్సిన సమయం కాదు. అందుకే, మా కూటమికి ఐదోసారి అధికారం ఇవ్వండి. మేమంతా కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం” అని ఆయన హామీ ఇచ్చారు.

నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి కాకముందు బీహార్‌లో ‘జంగిల్ రాజ్’ నడిచిందని లోకేశ్ గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చిన తర్వాతే రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. “నేను పాట్నాలోని పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. ఇక్కడి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి పనులపై వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌కు అత్యధిక నిధులు కేటాయించారు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది” అని ఆయన వివరించారు.

ప్రధానంగా మూడు కారణాల వల్ల బీహార్‌లో ఎన్డీయే గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు. నాయకత్వ పనితీరు, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, ప్రభుత్వాల కొనసాగింపు అనేవి రాష్ట్ర పురోగతికి కీలకమన్నారు. ‘వికసిత భారత్’ లక్ష్యాలను చేరుకోవడంలో బీహార్ పాత్ర చాలా ముఖ్యమైనదని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం యువత ఎన్డీయే విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో భాగంగా లోకేశ్ బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతోనూ సమావేశమయ్యారు. రాష్ట్రాలు బలపడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, సరైన సమయంలో దేశ ప్రజలు సరైన నాయకుడిని ప్రధానిగా ఎన్నుకున్నారని, ఫలితంగా గత దశాబ్ద కాలంలో భారత్ అపూర్వమైన అభివృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

# అనారోగ్యమే అసలైన పేదరికం

(మొదటి పేజి తరువాయి)

ఆనాటి నుంచి నేటి వరకు హిందూ ధర్మ పరిరక్షణకు కంచి పీఠం ఎంతో కృషి చేస్తోందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించిన విషయాన్ని ప్రస్తావించారు. ‘మానవ సేవే మాధవ సేవ’ అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే కంచి పీఠం, దేశవ్యాప్తంగా కంటి ఆసుపత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని అన్నారు.శంకర ఐ ఫౌండేషన్ సాధించిన విజయాలను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో దేశంలోని 10 రాష్ట్రాల్లో 14 కంటి ఆసుపత్రులను నిర్మించి, విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం సాధారణ విషయం కాదన్నారు. ఈ ఆసుపత్రుల్లో రోజుకు సగటున 750 ఉచిత కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిసి తాను ఆశ్చర్యపోయానని, ఇది మరే ఇతర సంస్థకు సాధ్యం కాని ప్రజా సేవ అని కొనియాడారు. కేవలం భారతదేశంలోనే కాకుండా నేపాల్, కాంబోడియా, నైజీరియా వంటి దేశాల్లోనూ సేవలందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ‘గిఫ్ట్ ఆఫ్ విజన్’ అనే గ్రామీణ సేవా ప్రాజెక్ట్ కింద 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.నూతనంగా ప్రారంభించిన ఈ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ బ్లాక్‌తో మన రాష్ట్రంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ‘రెయిన్‌బో ప్రోగ్రామ్’ ద్వారా చిన్నారుల కంటి ఆరోగ్యంపై దృష్టి సారించడాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా తమ ప్రభుత్వ లక్ష్యాలను కూడా చంద్రబాబు వివరించారు. ‘ఆరోగ్యాంధ్రప్రదేశ్’ నిర్మాణంలో భాగంగా ‘హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ’ అనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. అనారోగ్యమే నిజమైన పేదరికం అని, అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రజారోగ్య సంరక్షణకు వినూత్న కార్యాచరణ అమలు చేస్తున్నామని, త్వరలోనే యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకురానున్నామని ప్రకటించారు. ప్రముఖ టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ ‘సంజీవని’ కేంద్రాలను త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కాపాడటానికి శంకర ఐ హాస్పిటల్స్ వంటి సంస్థల సేవలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పేదలకు సేవ చేసే సంస్థలకు తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో శంకర ఐ ఆస్పత్రి నిర్వహించే స్వర్ణోత్సవాల్లో తాను కూడా పాల్గొంటానని ఆయన ఆకాంక్షించారు.

# సెంటిమెంటా? డెవలప్‌మెంటా?

(మొదటి పేజి తరువాయి)

కేసీఆర్‌కు గతమే తప్ప.. భవిష్యత్తు లేదని, ఆ బాధతోనే ఆయన బయటికి రావడంలేదని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థికి ఓటేయాలని నియోజకవర్గ ప్రజలకు ఈనాటి వరకూ కేసీఆర్ విజ్ఞప్తి చేయకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. “బయటికి వచ్చి ప్రచారం చేయడానికి ఆరోగ్య సమస్యలు ఉండవచ్చు. కానీ, పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కూడా విజ్ఞప్తి చేయడంలేదంటే కేటీఆర్, హరీశ్‌రావుపై ఆయనకున్న ఆలోచనేంటో అర్థం చేసుకోవచ్చు” అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన కళ్లముందు పార్టీ కూలిపోతుంటే కుమిలిపోతున్నారని, దుఃఖం, ఆవేదనతో కాలక్షేపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను ప్రత్యర్థిగా కాకుండా సానుభూతితో చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘మీట్ ద ప్రెస్’ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని మరీ బీజేపీకి అవయవదానం చేసిందని ఆరోపించారు. దాంతో బీజేపీ గెలుచుకున్న 8 సీట్లే మోదీ మూడోసారి ప్రధాని కావడానికి ఉపయోగపడ్డాయన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందంటూ కేసీఆర్ కూతురు కవితే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు.

కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు విచారణ ప్రారంభం కాలేదని, సీబీఐ కాళ్లకు బంధం వేస్తున్నది ఎవరని ప్రశ్నించారు. అలాగే ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకూ



గవర్నర్ నుంచి అనుమతి రాలేదన్నారు. సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ అవమానించారని ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించలేని కేటీఆర్.. ప్రజల అభిమానం ఎలా చూరగొంటారని ప్రశ్నించారు. కేసీఆర్ ధృతరాష్ట్రుడిలాగా పిల్లల దుర్మార్గాలను భరిస్తున్నారని వ్యాఖ్యానించారు. తనది కార్యకర్త మనస్తత్వమని, హుజూరాబాద్, హుజూర్‌నగర్, సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ కంటే ఎక్కువగా ప్రచారం చేశానని తెలిపారు. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, దీనిని రాసిపెట్టుకోవచ్చని ప్రకటించారు. రాబోయేవి జమిలి ఎన్నికలు అని, 2028 డిసెంబరుకు బదులుగా.. 2029 జూన్‌లో జరుగుతాయని అన్నారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే విజయం సాధించి 2034 జూన్ వరకూ అధికారంలో కొనసాగుతుందని జోస్యం చెప్పారు. ఈ పదేళ్లలో.. వందేళ్ల అభివృద్ధి చేస్తామన్నారు.

2004 నుంచి 2014 వరకు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. రైతుల సంక్షేమం కోసం కృషి చేసిందని సీఎం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి గోదావరి నీళ్లు రావడానికి సీఎల్పీ నేతగా పీజేఆర్ నడిపిన పోరాటమే కారణమన్నారు. ఐటీ, ఫార్మా, నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్ మారిందంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక పాలసీల వల్లనేనని పేర్కొన్నారు. జంటనగరాలకు నిరంతర విద్యుత్తు ఇవ్వాలని విధాన పరమైన నిర్ణయం తీసుకోవడంతో దిగ్గజ ఐటీ సంస్థలు తరలి వచ్చాయన్నారు. దేశానికి సరఫరా అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నవేనని చెప్పారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రణాళికలు, విధానపరమైన నిర్ణయాల కారణంగా వచ్చిన ప్రపంచ దిగ్గజ సంస్థలు.. హైదరాబాద్‌కు గ్రోత్ ఇంజన్లుగా మారాయన్నారు. తెలంగాణలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని వెల్లడించారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెన్స్ చేసిందన్నారు. ఈ చరిత్ర కేసీఆర్ చెరిపేస్తే చెరిగేది కాదన్నారు. ఆనాటి పదేళ్ల కాంగ్రెస్ పాలన, ఆ తర్వాత కేసీఆర్ పదేళ్ల పాలనతో పోల్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాబోయే పది రోజులు గజగజే!

పది డిగ్రీల లోపునకు పడిపోనున్నాయని పేర్కొంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం నుంచి బుధవారం వరకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9-15 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. ముఖ్యంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9-10 డిగ్రీల మధ్య నమోదవుతాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక, మిగిలిన జిల్లాల్లో 11-15డిగ్రీల మధ్య నమోదు అవుతాయని వెల్లడించింది. అలాగే, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26-30డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. కాగా, శనివారంరాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీ(టీ)లో 14.7డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.విశాఖపట్నం: పసిఫిక్ మహాసముద్రం నుంచి వచ్చే తేమగాలుల ప్రభావంతో ఈ నెల 19 లేదా 20న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. తర్వాత పశ్చిమంగా పయనించే క్రమంలో ఇది బలపడి తుపానుగా మారుతుందని ఇస్రో వాతావరణ నిపుణుడు వెల్లడించారు. అనంతరం ఇది ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా దిశగా రానుందని అంచనావేశారు. దక్షిణ కోస్తా జిల్లాలపై దీని ప్రభావం ఉంటుందని విశ్లేషించారు. దీని కంటే ముందుగానే శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి

# ఏనుగులదాడుల నివారణకు హనుమాన్

(మొదటి పేజి తరువాయి)

దీనిపై చర్చించేందుకు ఈ నెల 3వ వారంలో సమీక్ష ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. మానవ, వన్య ప్రాణి సంఘర్షణను తగ్గించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న గజ యాప్ స్థానంలో నూతన సాంకేతికతో ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేయాలన్నారు. ఏ ప్రాంతంలో ఏనుగులకు రేడియో కాలర్ ఏర్పాటు చేస్తే అత్యధిక ప్రయోజనం ఉంటుందో వాటికే ఏర్పాటు చేయాలని సూచించారు. జంతువుల సంచార సమాచారం ప్రజలకు తెలిసేలా అధునాతన టెక్నాలజీతో కొత్త యాప్‌ను రూపొందించి మార్చి 3లోగా అందుబాటులోకి తేవాలన్నారు. ఏనుగులతో తీవ్రంగా దెబ్బతింటున్న పంటల స్థానంలో ప్రత్యామ్నాయాలు ఎలా.. ఇందుకు రైతుల్ని ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. సర్ప మిత్ర వలంటీర్లకు ప్రోత్సాహకాలు అందించాలన్నారు.

మదపుటేనుగుల్ని అడవిలోకి తరిమి కొట్టేందుకు కర్ణాటక నుంచి ఆ మధ్య పవన్ నాలుగు కుంకీ ఏనుగుల్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం ముసలిమడుగులో 20 ఎకరాల్లో ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో 140-150 వరకు ఏనుగులు ఉన్నాయని అధికారులు చెప్పగా.. వాటన్నింటికీ జియో ట్యాగింగ్ చేయాలని పవన్ సూచించారు. ఇక్కడ ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి, మియావకీ ఫారెస్టు ప్లాంటేషన్, అధునాతన సోలార్ ఫెన్సింగ్ తదితర వాటికి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఎలిఫెంట్ క్యాంపులో కుంకీ ఏనుగుల ప్రత్యేక విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పవన్ ఆసక్తిగా తిలకించి తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేసుకున్నారు. ఏనుగులు వరుసగా ఘీంకరిస్తూ పవన్‌కు సెల్యూట్ చేశాయి. వివిధ రకాల కలపను అడవిలో నుంచి ఎలా బయటికి తీసుకొస్తారో కుంకీలతో చేసి చూపించారు. కుంకీ ఏనుగులకు పవన్ ఆహారాన్ని అందించారు. వాటి సంరక్షణ చూసే మావటీలతో ఫొటో తీసుకుని రూ.50 వేలు బహుమతి అందించారు.

మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ఓ ప్రత్యేకమైన మత్తు ఇచ్చి వాటి కోపాన్ని ఎలా అణచివేస్తారనేది మావటీలు పవన్‌కు చూపించారు. ఈ సందర్భంగా మత్తు ఇచ్చే ఇంజక్షన్ గన్‌ను పట్టుకుని పవన్ ఆసక్తిగా పరిశీలించారు.

# 5 రాష్ట్రాల్లో తెలంగాణ సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్...

**రూ.95 కోట్లు మోసం చేసిన 81 మంది అరెస్ట్**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి, రూ.95 కోట్ల మేర మోసాలకు పాల్పడిన 81 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. వీరిపై దేశవ్యాప్తంగా 754 కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.తెలంగాణ పోలీసుల కథనం ప్రకారం, సైబర్ నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో... ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 81 మందిని అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు, ఏడుగురు మహిళలు, 58 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారు.నిందితుల నుంచి 84 సెల్‌ఫోన్లు, 101 సిమ్ కార్డులు, 89 బ్యాంకు పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా సభ్యుల బ్యాంకు ఖాతాల్లో ఉన్న కోట్లాది రూపాయల నగదును సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఫ్రీజ్ చేశారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఈ మొత్తాన్ని బాధితులకు తిరిగి అందజేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అరెస్టులతో దేశంలోని అనేక సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడినట్లయిందని అధికారులు తెలిపారు.

# జూబ్లీ బైపోల్‌లో ముగిసిన ప్రచారం

**మూగబోయిన మైకుల మోత, ప్రచార సందడి**

**అమల్లోకి ఎన్నికల ఆంక్షలు%%రేపే పోలింగ్**

**సంక్షేమ పథకాలు, అభివృద్ధే నినాదంగా ప్రజల్లోకి కాంగ్రెస్**

**కాంగ్రెస్ వైఫల్యాలే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం**

**రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లతో హోరెత్తించిన పార్టీలు**

**నవంబర్9 ప్రజావినికిడి,**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి ఆదివారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. దాంతో పార్టీల ప్రచార వాహనాల సందడి, నాయకుల ప్రసంగాలు, కార్యకర్తల నినాదాలతో మార్మోగిన వీధులు ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారాయి. ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటంగ్‌ల హడావుడి ముగిసింది. గడిచిన ఇరవై రోజులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీల్లో అన్ని పార్టీల ముఖ్య నేతలు వివిధ రూపాల్లో తమ ఎన్నికల ప్రచారంతో హోరెత్తించాయి. ఇక ప్రచారానికి తెరపడటంతో ఎన్నికల ఆంక్షలు అమల్లోకి రాగా.. ఇక అందరి దృష్టి రేపటి పోలింగ్‌పైనే నిలిచింది. ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేయనుండగా, అభ్యర్థుల భవితవ్యం ఈనెల 14న వెలువడనున్న ఓట్ల లెక్కింపుతో తేలనుంది.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ.. చివరి రోజు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని నినాదంగా చేసుకుని ఓటర్లను అభ్యర్థించింది. ముఖ్యంగా డివిజన్‌ల వారీగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, జూపల్లితో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మెన్లు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, స్థానిక నాయకులు, అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లతో ప్రచారాన్ని హోరెత్తించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను తానే తీసుకుంటానని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లక్ష్యంగా చేసుకుని ప్రచారం సాగించింది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు.. తమ ప్రసంగాల్లో అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు. కేటీఆర్ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌ల్లో పాల్గొని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనతో రెండేండ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. హరీశ్ రావు తండ్రి మరణించినప్పటికీ.. ప్రచార బాధ్యతల్లో కేటీఆర్‌కు అండగా నిలిచారు. బీజేపీ కూడా తన ప్రచారాన్ని ముమ్మరంగా సాగించింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను విమర్శిస్తూ ప్రచారం చేసింది. ఇందులో భాగంగా బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలతో పాటు పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాన పార్టీలన్నీ ఈ ఉప ఎన్నిక ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం సాధారణ ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. ఇప్పుడు అందరి చూపు ఓటరు నాడీపైనే నిలిచింది. రేపు పోలింగ్ కేంద్రా లకు తరలివచ్చి తమ నిర్ణయాన్ని వెల్లడించనున్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన సంగతి తెలిసిందే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం10 నవంబర్ 2025

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌ను గెలిపించండి..

## జూబ్లీహిల్స్‌లో అభివృద్ధికి బాటలు వేయండి..

## జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

## పొంగులేటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీకి విశేష స్పందన..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గత 12ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదని, ఫలితంగా ఇక్కడ అభివృద్ధి కుంటుపడినందున ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని జూబ్లీహిల్స్ రెహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.
ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం మంత్రి పొంగులేటి రెహ్మత్ నగర్ డివిజన్‌లోని కార్మికనగర్,బ్రహ్మ శంకర్ నగర్,రామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు,కార్యకర్తలతో మమేకమయ్యారు. సాయంత్రం రెహమత్ నగర్ నుంచి బోరబండ వరకు మంత్రి పొంగులేటి నిర్వహించిన భారీ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వేలాదిమంది కాంగ్రెస్ జెండాలు చేతబూని ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగలేటి స్ఫూర్తిదాయకంగా ప్రసంగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొంగులేటి ప్రసంగానికి ప్రజలు భారీగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన 23 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఈ ప్రాంతానికి ఎంతో సుపరిచితుడూ, యువకుడైన నవీన్ యాదవ్ కు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన 12 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యం వహించలేదు.10 సంవత్సరాలు బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి చెందిన ఎంఎల్ ఏ ఉన్నాగానీ ఈ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు.
జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరుకే సంపన్నుల నియోజకవర్గం.. వాస్తవానికి ఇక్కడ మెజారిటీగా ఉన్నది బడుగు,బలహీన, పేదలు నిరుపేదలే.వీళ్ల సంక్షేమాన్ని పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ఏనాడూ పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ పనితీరును గుర్తించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మంత్రిగారు అందరికీ పేరు పేరున విజ్ఞప్తి చేశారు.బ్యాలెట్‌లో 2వ నెంబరు కలిగిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీ సంక్షేమానికి,కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని,ఈ ప్రాంతప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం రాదని ఆయన అన్నారు.

# రాక్ టౌన్ సొసైటీ ఎన్నికల్లో..

# నామినేషన్ వేసిన కొండల్ రెడ్డి ప్యానల్ అభ్యర్థులు..



అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తున్న కొండల్ రెడ్డి



ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ వేస్తున్న సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నవంబర్ 09,**
ఎల్బీనగర్ నియోజకవర్గంలోనిరాక్ టౌన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీకి ఈనెల 23న ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో కొండల్ రెడ్డి ప్యానల్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆదివారం నామినేషన్ వేశారు. అధ్యక్ష అభ్యర్థిగా కొంతం కొండల్ రెడ్డి, ఉపాధ్యక్ష అభ్యర్థిగా అర్థం వెంకట్ రెడ్డిలు నామినేషన్ వేయగా, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ వేశారు.అదేవిధంగా ఈ ప్యానల్ లో సంయుక్త కార్యదర్శి అభ్యర్థిగా మిర్యాల నరేష్ కుమార్, కోశాధికారి అభ్యర్థి సూదిని రామచంద్రారెడ్డి తమ నామినేషన్లు దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు మద్దతుగా అనేక మంది కాలనీ పెద్దలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమాలకు సహకరిస్తున్న జోనల్ సి పి,

# కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..

**వెంచర్ లో పార్కు స్థలం ఎక్కడో ఓనర్ చూపించాలి:కృష్ణ రెడ్డి**

**నాలా కన్వర్షన్ లేకుంటే అనుమతులు ఎలా ఇచ్చారు:నందికొండ శ్రీనివాస్ రెడ్డి..**

**ఇండస్ట్రియల్ బఫర్ జోన్ తెలిసి కూడా అనుమతులు ఇవ్వడం వెనుక లంచాలే కారణమా..?**




**ప్రజావినికిడి, (నాచారం):**
ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం నందు అన్నపూర్ణ కాలనీ సర్వేనెంబర్ 106,107 లో నకిలీ పత్రాలు సృష్టించి గ్రామపంచాయతీ లేఅవుట్ పేరుతో ఖాళీగా వదిలిన స్థలమును ఇప్పుడు ప్లాట్ గా చిత్రీకరించి అక్రమ మార్గంలో అనుమతులు తీసుకొని నిర్మాణం చేస్తున్నారని స్థానిక నేత కృష్ణ రెడ్డి, నందికొండ శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,గొల్ల ముత్యాలు బాయి చుట్టూ ఉన్న 19 ఎకరాల స్థలాన్ని వెంచర్ చేసి ప్లాట్లు అమ్మారని అయితే ఈ వెంచర్లలో పార్కుల కోసం,కమ్యూనిటీ హాల్ కోసం వదిలిన స్థలాలను ప్రభుత్వానికి అప్పగించకుండా వాళ్ల దగ్గర పెట్టుకొని ఇప్పుడు దానిపై ఒక ప్లాట్ నెంబర్ వేసి నకలీ పత్రాలు సృష్టించి అక్రమ మార్గంలో అనుమతులు తీసుకువచ్చి అధికారులను బోల్తా కొట్టించారని పేర్కొన్నారు.
విషయం తెలియడంతో బస్తీ వాసులు ఫిర్యాదు చేస్తే రెవిన్యూ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు అప్పుడు నిద్రమత్తు వీడి దీనిపై చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేయడంతో పాటు నిర్మాణ పనులను కూడా మూడు, నాలుగు సార్లు అడ్డుకున్నారని తెలిపారు.అయితే జోనల్ సిపి శ్రీనివాస్ యాదవ్,స్థల యజమాని పరశురాం యాదవ్ ఓకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఈ అక్రమాలకు జోనల్ సిపి శ్రీనివాస్ యాదవ్ పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు. ఇందులో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేకర్ హస్తముందని ఆయన కనుసైగల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయన్నారు.ఈ అక్రమాలలో స్థానిక రాజకీయ పార్టీల నేతలు కూడా ఉన్నారని డబ్బుకు ఆశపడి రోడ్డు,పార్కు కోసం,కమ్యూనిటీ హాల్ కోసం వదిలిపెట్టిన స్థలంలో నిర్మాణాలు చేస్తే భవిష్యత్తులో పిల్లలకు, కాలనీవాసులకు ఇబ్బంది అవుతుందని రాజకీయ నాయకులు అర్థం చేసుకోకుండా ప్యాకేజీలకు అమ్ముడుపోయారని ఆరోపించారు.ఈ సమస్యని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్తే చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనక స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ హస్తం ఉందన్నారు.

**స్టే పేరుతో అధికారుల నిర్లక్ష్యం..**

అక్రమ మార్గంలో బిల్డర్ నిర్మాణం చేస్తున్న ఈ అక్రమ నిర్మాణానికి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణమోహన్, జోనల్ సిపి శ్రీనివాస్ యాదవ్ పూర్తిగా సహకరిస్తున్నారని షోకాజ్ నోటీసులు ఇచ్చిన తర్వాత ఏడు రోజులు గడువు కాలం ఇచ్చి నెల పదిహేను రోజులు ఎందుకు సమయం ఇచ్చారని వారు ప్రశ్నించారు.
స్టే తీసుకోవడానికి మున్సిపల్ అధికారులే సహకరించారని అందుకోసమే స్టాండింగ్ కౌన్సిల్ సెల్ అడ్వకేట్ మంత్రి రవీందర్ అమ్ముడుపోయారని కేసుని నీరు కార్చడానికి కోర్టుకు అటెండ్ కాకపోవడం జరుగుతుందని తెలిపారు.ఏది ఏమైనా రాజకీయ నాయకుల వత్తిడితోనే జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు, కిందిస్థాయిఅధికారులు అక్రమాలకు సహకరిస్తున్నారని కాలనీ వాసులు ఆరోపించారు.

# ఏఐ హెల్త్ ఇన్ కేర్ కోర్సు హార్వర్డ్ లో పూర్తి చేసిన డాక్టర్ బాలరాజు నాయుడు




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఓనస్ ఆస్పత్రి ఎండి డాక్టర్ బాలరాజ్ నాయుడు హార్వర్డ్ మెడికల్ స్కూల్ హెల్త్ కేర్ ఈ మరీస్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజ్ నాయుడు మాట్లాడుతూ,వైద్య రంగానికి ఉత్తమ సేవలు అందించి నందుకు తనను హెల్త్ కేర్ వారు అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు.లీడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ హెల్త్ కేర్ అనే కోర్సు పై పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన వైద్య సాంకేతికతలో అభివృద్ధి వైద్య రంగానికి ఉత్తమ సేవలు అందించే అవకాశం కల్పించినందుకు ఆనందంగా ఉందన్నారు.వైద్య రంగంలో సేవలందించేందుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.గత ఎనిమిది సంవత్సరాలుగా చంపాపేట ప్రధాన రహదారిలో ఓనస్ ఆర్తో రోబోటిక్ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకొని వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు తెలంగాణ రాష్ట్రంలోని పలువురు వైద్యులు బాలరాజ్ నాయుడు ను అభినందించారు.

# బొగత జలపాతం వద్ద పర్యటకుల సందడి




**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 9:**
ములుగు జిల్లా వాజేడు మండలంలో గల బొగత వాటర్ పాల్స్ లో ఆదివారం కావడంతో పర్యటకులు అధిక సంఖ్యలో వచ్చి సందడి చేసారు.



# మదన్మోహనాచారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘము ప్రతినిధులు



**ప్రజావినికిడి, (మహేశ్వరం):** ,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ముద్దుబిడ్డ డైనమిక్ సమాజానికి ఆత్మబంధువు, విశ్వబ్రాహ్మణ భగవద్ బంధువు మన ఆత్మీయులు వేములవాడ మదన్మోహనాచారి జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘము అధ్యక్షులు రాయపల్లి కృష్ణమాచారి ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన కార్యాలయానికి తరలి వెళ్లి పూల గుచ్ఛము అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ మదన్మోహనాచారి బంధువులకు స్నేహితులకు,ప్రజలకు ఆపద్బాంధవుడిగా సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతూ అందరి వాడిగా,ప్రజా బంధువుగా ముందుకు సాగుతున్న ఆయన కు ఆ భగవంతుని ఆశీస్సులు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు ప్రసాదించాలని, అదేవిధంగా రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అలంకరించాలని నేటి తరానికి ఆదర్శంగా వీరి సేవలు చిరస్మరణీయం కావాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సంఘం గౌరవ అధ్యక్షులు అందోజు దయానంద చారి కోశాధికారి బాణాల ఏడుకొండల ఆచారి, ప్రచార కార్యదర్శి తల్లోజు రవీంద్ర ఆచారి,కార్యదర్శి గన్నోజు చంద్ర శేఖర్ ఆచారి,యువజన సంఘం ఉపాధ్యక్షులు వల్లబోజు భార్గవాచారి, ఎల్బీనగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడకంటి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాయికల్ కొత్త మున్సిపల్ భవనం నుండి అధికార కార్యకలాపాలు

**రాయికల్ పట్టణం,నవంబర్ 09, ప్రజావినికిడి,**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మునిసిపాలిటీ ఏర్పడి ఆరు సంవత్సరాల అయిపోయిన ఆరు సంవత్సరాలు తరువాత నూతన బిల్డింగు ఏర్పాటు చేశారు ఒక కోటి 20 లక్షలతో ఈ భవనం నిర్మాణం జరిగింది గథ కొన్ని రోజుల నుండి రాయికల్ జగిత్యాల్ మెయిన్ రోడ్ లో గల పోస్ట్ ఆఫీస్ తర్వాత అద్దె భవనములో 12000 కిరాయితో ఉండాలని అప్పటి చైర్మన్ మోర హనుమాన్లు రోడ్ సైడ్ గా ఉంది అని అక్కడ నుండి కార్యకలాపాలు కొనసాగించారు ఈ మధ్యలో భవనం నిర్మాణం పూర్తి అయింది మరి కొద్ది రోజుల్లో కొత్త భవనం నుండి కార్యకలాపాలు సాగిస్తారని 26 జనవరి రోజున ప్రారంభించిన ఈ భవనం పనులు కాక మార్చలేకపోయామని అప్పటి చైర్మన్ హనుమాన్లు తెలిపారు త్వరలోనే ఈ భవనం నుండి కార్యకలాపాలు కొనసాగిస్తామని మున్సిపాలిటీ అధికారులు తెలిపారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సామాజిక సేవలో "కమ్మల" కమనీయ సేవలు..

## ఘనంగా కమ్మ వారి కార్తీక మాస వన భోజనాలు..

- అనారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ లెక్చరర్ శివ కుమార్ కు భారీ ఆర్థిక సహాయం..
- కమ్మ సేవా సమితి సభ్యుల ఔదార్యం..
- హాజరైన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..
- పౌల్ట్రీ రైతుల పన్ను రద్దు వెంకట్రావు కృషి..
- విమర్శలు చేసే వారిని పట్టించుకోవద్దు..
- కమ్మ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఆధ్యాత్మిక కార్యక్రమమైన వనభోజనం మహోత్సవాల ద్వారా అందరికీ భోజనాలు పెట్టి మాధవసేవతో తరించిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ సభ్యులు ఇదే కార్యక్రమంలో మానవ సేవ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కమ్మల కమనీయ సేవలపై నలు దిక్కుల హర్షద్వానాలు చెలరేగాయి..కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో కార్తీక వన భోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు భాను శర్మ ధాత్రి పూజ ఉసరి చెట్టు దగ్గర నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కవి, అధ్యాపకుడు హరీశ్ శర్మ వాఖ్యాతగా వ్యవహరించగా గాయని గాయకులు పాటలతో అలరించారు.రాగిణి శర్మ నేతృత్వం లో చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకుల్ని అలరించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరల్డ్ ఎగ్ కమిషన్ చైర్మన్ చిట్టూరి సురేష్ రాయుడు,కమ్మ వారి సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ లు హాజరయ్యారు.

### అధ్యాపకుడికి మహిళల సాయం..

వన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న అధ్యాపకుడు శివకుమార్ కు కమ్మ మహిళా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందించారు.జర్నలిస్ట్ కేపీ అతని ఆరోగ్య పరిస్థితిని దృష్టికి తెచ్చిన వెంటనే మహిళలు ముందుకు వచ్చి రూ.లక్షా 50 వేలు సాయం గా అందించడం విశేషం. ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ,అతనికి వైద్య సేవల నిమిత్తం అవసరమైతే ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని తక్కువ మొత్తంలో జరిగేలా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. అవసరమైతే బాధితుడి కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి సీఎం సహాయ నిధి ఇప్పించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్ని పనులు ఉన్నా షాద్ నగర్ కమ్మ బంధువులతో ఉన్న అనుబంధం మరిచిపోలేనిదని,నేటీ 10వ, వనమహోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలు వారి సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విషయం అన్నారు.

### పాతూరి వెంకట్ రావు కృషి.. ఎమ్మెల్యే ప్రశంసలు..

కమ్మ సేవా సమితి షాద్ నగర్ అధ్యక్షులు పాతూరి వెంకట రావు కృషి ఫలితంగా ఈనాడు చటాన్ పల్లిలో పౌల్ట్రీ రైతుల పన్ను రద్దు జరిగిందని, వేము నరేందర్ రెడ్డి సహకారంతో మేము చేసిన ప్రయత్నాలతో ఇది జరిగిందని వాటి వివరాలు పూర్తిగా వివరించారు.కొంత మంది కావాలని ఏదేదో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ఇలాటి వాళ్ళను పట్టించుకోవద్దని, మన పని మనం చేసుకుంటూ పోవాలని ఎమ్మెల్యే గాంధీ స్తుతి మెత్తగా విమర్శలు గుప్పించారు.ఎలాంటి పరిస్థితుల్లో అయినా మీతో ఉంటానని హామీ ఇచ్చారు.



### కమ్మ సంఘానికి జర్నలిస్ట్ "కేపీ" కృతజ్ఞతలు..


అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించి అధ్యాపకుడు శివకుమార్ ను ఆదుకున్న కమ్మ సేవా సమితి సభ్యులకు, మహిళా సభ్యులకు జర్నలిస్టు కేపీ కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి సేవా కార్యక్రమాలలో తమ ఔదార్యాన్ని చాటుతూ వస్తున్న కమ్మ సేవా సమితి సభ్యులు ఈ విషయంలో కూడా తక్షణమే స్పందించడం హర్షనీయమన్నారు. వారు చేసిన సేవ సమాజానికి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కమ్మ సేవ సంఘానికి శివకుమార్ కుటుంబం రుణపడి ఉంటుందని అదేవిధంగా అడిగిన వెంటనే సాయం అందించినందుకు కమ్మ సంఘం మిత్రులకు జర్నలిస్ట్ కేపి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి వెంకట్రావు,పినపాక ప్రభాకర్,వసంతరావు, బండారు పల్లి నాగేశ్వర్ రావు,వట్టికూటి రామసుబ్బారావు, వట్టికొండ ఎర్రయ్య, హరి కుమార్,శశి, జొన్నలగడ్డ శ్రీనివాస రావు,కొత్త ప్రభాకర్, మక్కపాటి మల్లేశ్వర రావు,కట్టా హరి, కొర్రపాటి శ్రీను, మలినేని సాంబశివ రావు,శ్రీనివాస్, పాతూరి భ్రమయ్య , పాతూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







## హైదరాబాద్ వ్యక్తి సహా ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్ -ఏడాదిగా గుజరాత్ ఏటీఎస్ నిఘా



న్యూఢిల్లీ **నవంబర్9 ప్రజావినికిడి,** దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర పన్నుతున్న ముగ్గురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లో గుజరాత్ యాంటీ–టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసింది. గత ఏడాది నుంచి నిందితులపై నిఘా పెట్టిన గుజరాత్ ఏటీఎస్, ఆయుధాలు సరఫరా చేస్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. విచారణ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు వీరు ప్రణాళిక చేస్తున్నట్టు గుర్తించింది. నిందితుల వద్ద నుంచి రెండు గ్లోక్ పిస్టల్స్, ఒక బెరెట్టా పిస్టల్, 30 బుల్లెట్లు, 4 లీటర్ల ఆముదం నూనెను స్వాధీనం చేసుకుంది.నిందితుల్లో ఒకడైన అహ్మద్ మొహియుద్దీన్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అని గుజరాత్ డీఐజీ సునిల్ జోషి తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహెల్ సలీంఖాన్ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు. అహ్మద్ మొహియుద్దీన్ ఇప్పటికే పలు ఉగ్రకార్యకలాపాల్లో పాల్గొన్నాడని తెలిపారు. అహ్మదాబాద్‌కు అతడు వస్తున్నట్టు సమాచారం అందడంతో నిఘా పెట్టారు. అదాలజ్ టోల్ ప్లాజా సమీపంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

# డబుల్ బెడ్‌రూం లబ్ధి దారులకు ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మేడ్చల్ మల్కాజ్గిగి బహదూర్ పల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్రూం లబ్బిదారులకు ప్రభుత్వ అధికారులు వేదిస్తున్నారని డబుల్ బెడ్రూం జాయింట్ కమిటి చైర్మన్ నర్సింగ్ రావు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తెలిపారు.గత కొన్ని రోజుల క్రితం అహ్మద్‌గూడలో జిల్లా కలెక్టర్ సందర్శించి 18 సమస్యలను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరిస్తానని వాగ్దానం చేశారు.కానీ ప్రజలు ఆశించిన ఆశలకు కన్నీరే మిగిలింది.ఆర్‌డబ్ల్యూఏ (రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) ఎలక్షన్లు నిర్వహించి సుమారు 10 లక్షల ప్రజాధనం దుర్వినియోగమైంది. ఇప్పుడు సెంట్రల్ కమిటీ ఎలక్షన్లు అంటూ ఆర్‌డబ్ల్యూఏ సంబంధించి రెండు పేపర్లు రిలీజ్ చేశారు. వాటిలో భూగర్భ డ్రైనేజ్ సిస్టమ్, మంచినీటి పైపుల మరమ్మత్తు-నిర్వహణ, స్ట్రీట్ లైట్స్ కరెంట్ బిల్లు,పార్క్ మెయింటెనెన్స్,ఎస్టీపీ మెయింటెనెన్స్, ఏఎంసీలు ఉన్నాయి. ఇవి లబ్ధిదాలకు వర్తిస్తే ప్రతి లబ్ధిదారునికి నెలకు 3,000 నుంచి 5,000 రూపాయల వరకు భారం పడుతుంది.ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జాయింట్ యాక్షన్ కమిటీ మేడ్చల్ హౌసింగ్ కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించింది. అక్కడున్న హౌసింగ్ అధికారులు,సీడీఎంఏ అధికారులు ప్రశ్నించగా వీటిని పునర్విచారించి సమాధానం ఇస్తామని పేర్కొన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్రూందారులకు ఆదుకోవాలని కోరారు. సమావేశంలో డబుల్ బెడ్‌రూ జాయింట్ యాక్షన్ కమిటి మెంబర్లు మురహరిపల్లి, పెంటయ్యా,సందీప్, కుమార్,వినోద్ కుమార్,పెంటయ్య, శేఖర్,శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ చారి, అహ్మద్,వెంకటేష్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిజే బి ఆర్ గావయిపై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ

**ఈ కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం**

**చట్టాలను,రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులకు దిగుతామంటే చూస్తూ ఊరుకోం**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విశ్వాసాలు, మతాలపేరుతో చట్టాలను,రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులకు దిగుతామంటే చూస్తూ ఊరుకోమని,రాజ్యాంగానికి చట్టాలకు లోబడే వ్యవహరించాలి తప్ప చట్టాన్ని అతిక్రమించి సీజే గారిపై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.

షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ, భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు.ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి గారు దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని,కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు.

దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు.

విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని,రాజ్యాంగ రక్షణ కోసం,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో డిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఫరక్ నగర్ మండల ఇంచార్జి జోగు నాగభూషణం మాదిగ, నాగర్కుంట మహేందర్ మాదిగ,బొబ్బిలి పాండు మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ,ప్రేమ్ మాదిగ,హర్షవర్ధన్ మాదిగ,మనోహర్ మాదిగ,హేమంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# మగువలు మేచ్చే అందమైన చీరలకు నిలయం శ్రీ అష్టలక్ష్మి సిల్క్స్



**ప్రజావినికిడి,(కొత్తపేట):** కొత్తపేట్ ఆర్కేపురం డివిజన్ పరిధి లోని వాసవి కాలనీ రోడ్ నెంబర్ 11 లో ఇరో కిడ్స్ స్కూల్ పక్కన గోపిక ఫ్యాషన్ స్టూడియో ఎదురుగా శ్రీ అష్టలక్ష్మి సిల్క్స్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,మావద్ద ఇప్పుడు ట్రెండింగ్ లో ఉన్న బిగ్ బ్రో కిట్, పట్టుచీరలు,సెమీ పట్టు చీరలు,టిష్యూ సారీ, పెళ్లిళ్లకు శుభకార్యాలకు వివిధ రకాలైన శారీలు ఎంతో క్వాలిటీతో తామే తయారు చేసి అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నామని అన్నారు. మ్యానుఫ్యాక్చరర్ వచ్చేసి ధర్మవరం అని చెప్పారు.అక్కడ రెండు బ్రాంచ్ లు ఉన్నాయి అని,ఇక్కడ కూడా మహిళలకు మంచి క్వాలిటీ గల చీరలు విక్రయించేందుకు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసామని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చితే చీరను ఎంపిక చేసుకోవాల్సిందిగా కోరారు.మరిన్ని వివరాల కొరకు 9844030830, 8217669200 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.ఇక్కడ చీరలు బాగున్నాయని ఒకసారి ఇక్కడికి వచ్చి మీరు కూడా మీకు నచ్చిన చీరను కొనుగోలు చేయాల్సిందిగా అక్కడికి వచ్చిన ఒక కస్టమర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.


# మీ తోబుట్టువులా ఏ సమస్య వచ్చినా స్పందించి పనిచేస్తా..

**కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వనభోజనాలలో మధుయాష్కి గౌడ్..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్లోని హరిణ వనస్థలి నేషనల్ పార్క్ లో జరిగిన వనభోజన మహోత్సవంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ, ప్రాంతాలుగా ఏపీ, తెలంగాణ విడిపోయినప్పటికీ నగరంలో నివసించే వారందరూ స్థానికులేనని, అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నామని.. సెటిలర్స్ అనే పదం ఎవరూ వాడకూడదన్నారు. వారందరిని తోబుట్టువులా భావించి ఏ ఆపద వచ్చిన స్పందించి పనిచేస్తున్నామని పేర్కొన్నారు.కులస్తులు తాము నివసించే కాలనీలలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే.. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అవకాశాన్ని బట్టి విద్యా ఉద్యోగాలలో తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.కులస్తులు కోరినట్లుగా సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి, భవనం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుని కలిసి కోరుతానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్,నాయకులు ధనరాజ్ గౌడ్,అఖిల భరత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,బుద్ధ సత్యనారాయణ, కౌండిన్య ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని సురేష్ గౌడ్,రాఖీ గౌడ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు,కొత్త మహేష్ గౌడ్,నరేందర్ గౌడ్,రమణా గౌడ్, బుర్ర రవీందర్ గౌడ్, న్యాయవాది బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ విజయంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ గెలుస్తుంది..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ నవీన్ రెడ్డి..**

**ఎలారెడ్డి గుడలో 274 నుండి 282 భూత్ ల వరకు విస్తృతంగా ఎన్నికల ప్రచారం..**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ కేసీఆర్ ఆశీర్వాదంతో అదేవిధంగా జూబ్లీహిల్స్ ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధిస్తారని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజా వ్యతిరేకత అంటే ఏమిటో ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రుచి చూస్తారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజు ప్రచారానికి చివరి రోజు కావడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్ లోని 274 నుండి 282 బూతుల వరకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు రామక్రిష్ణ, కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బాబురావు,భూత్ ఇన్చార్జిలు స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# సింబల్ సరిదిద్దని యెడల హైకోర్టును ఆశ్రయిస్తాం..

**అభ్యర్థి నక్క యదీశ్వర్**




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్తి నక్క యదీశ్వర్ ఎన్నికల అదికారి ఇచ్చిన మైక్ గుర్తు సింబల్ సరిదిద్దని యెడల హైకోర్టును ఆశ్రయిస్తానని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రిపబ్లిక్ పార్టీకి అధికారికంగా మైకు గుర్తు కేటాయించింది. సింబల్ యధావిధిగా ముద్రించకుండా భిన్నంగా ఈవీఎం బ్యాలెట్ పేపర్ పై ముద్రించారు.కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ గుర్తులు స్పష్టంగా ముద్రించి మిగతా సింబల్స్ బ్యాలెట్ పేపర్ పై అస్పష్టంగా ముద్రించి ఓటర్స్ అయోమయానికి గురై సింబల్ గుర్తించక నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది కుట్రపూరిత అధికార దుర్వినియోగమేనని ఆరోపించారు.ప్రధాన పార్టీల గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి పనితీరు ఉందని దుయ్యబట్టారు. ఈవీఎం బ్యాలెట్ సింబల్స్ స్పష్టత లేకుండా ఉన్న తన మైకు గుర్తును సూక్ష్మ పరిశీలన చేసుకున్న అభ్యర్థి యదీశ్వర్ నక్క ఈ నెల మూడవ తేదీన అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిటర్నింగ్ అధికారికి,చీఫ్ ఎలక్షన్ కమిషన్ తెలంగాణకు ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ఉల్లంఘించి ఈ.సీ.ఐ కి వ్యతిరేకంగా రిటర్నింగ్ అధికారి వ్యవహరించి ఈవీఎం బ్యాలెట్ పేపర్లో నిర్లక్ష్యం వహించారని సింబల్ గుర్తించడంలో తీవ్ర ప్రభావం చూపుతుందని నా యొక్క గెలుపు పై ప్రభావం పడుతుందని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన ఏమి చేయలేమని చేతులెత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్షన్ కమిషన్ ఆర్డర్ పాటించని జూబ్లీహిల్స్ రిటర్నింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాను కోరారు. అధికారులు ఈవీఎం, బ్యాలెట్ పై సింబల్ సరి చేయకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని తెలియజేశారు.ఈసీఐ నోటిఫై చేసిన విధంగా సింబల్ ముద్రించిన తర్వాతనే ఎన్నికలను జరుపాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రిపబ్లికల్ పార్టీ సెక్రెటరీ చెన్నోజు శ్రీనివాసులు,జెట్టమోని యోగేష్ యాదవ్, రాజేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా యాదవబిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపిద్దాం

**• ప్రచారంలో గొర్ల యశ్వంత్, మేకల మల్లి బాబు యాదవ్**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్9 ప్రజావినికిడి,** సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, బద్దుల ప్రశాంత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారపర్వం ఆదివారంతో ముగియనుండగా పార్టీల సమీకరణాలు మారిపోతున్నాయి. గత ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ లు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగా నిలుస్తున్నారు. బీసీల సంఘాలు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నకు సంబంధించిన బోరబండ ఎర్రగడ్డ, కృష్ణానగర్, రెహమత్ నగర్ లో యాదవ ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపులకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయకులు మాట్లాడుతూ... బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని, వారికి తెలిసిపోయిందని, 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని, మంత్రివర్గంలో స్థానం ఖరారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు జీర్ణించుకోలేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి, ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నారనేది తెలిసిపోయింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిందని, భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్రతిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడుగు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటువేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీందర్, ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, నర్సింగ రవి యాదవ్, డేగల రాజు యాదవ్, బట్ట నాగరాజు రాచబంటి నరసింహారావు, లక్ష్మణరావు రేళ్ళ పద్మ చరబోయిన వనజ, గజేందర్ యాదవ్ వేల్పుల కుమార్ యాదవ్ చక్రధర్ యాదవ్, కడారి శివ, మేకల గణేష్ యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్9 ప్రజావినికిడి,:** ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విశ్వకర్మ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ డెవలప్మెంట్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్తిక వన సమారాధన చెరుకూరివారి మామిడితోటలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారిని విద్యుత్ శాఖ ఖమ్మం ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, వేదాస్ అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి జయంతి శ్రీనివాస్, కోశాధికారి సున్నం వెంకట రమేష్, రాష్ట్ర సంఘం నాయకులు చిట్టోజు రమేష్ తో పాటు సంఘ సభ్యులు వీరభద్రాచారిని శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు. పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచారి మాట్లాడుతూ... ప్రతి 27 రోజులకోకసారి వచ్చే పుష్యమి నక్షత్రం రోజున ఒక సంవత్సరం నుండి పదహారు సంవత్సరాలలోపు వయసుగల పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటి చుక్కలమందు, రామభద్ర ఆయుర్వేద మూలికాయోగ పీఠం ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్నట్లు దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ పంచ వృత్తుల వారు యాంత్రికరణ దాటికి తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని, పంచ వృత్తుల వారికి మనోధైర్యం కల్పించేందుకు ఖమ్మంలోని వీడియోస్ కాలనీలో ఉన్న తమ నివాసంలో ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వీరభద్ర చారి పిలుపునిచ్చారు. ఆయుర్వేద మూలికాయోగ పీఠం చేస్తున్న ఉచిత సేవలకు గుర్తింపుగా సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

# చివరి రోజు జూబ్లీహిల్స్ షేక్ పేట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి...

**- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా చేపట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి.**

**- ర్యాలీలో పాల్గొన్న స్థానిక నేతలు,మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు.**









**హైదరాబాద్,నవంబర్9 ప్రజావినికిడి,**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించుట కోసం మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి షేక్ పేట్ లోని 59,60,61,62 బూతులలో ప్రచార బాధ్యతలు అప్పగించడం జరిగింది, ఈ మేరకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రచార కార్యక్రమం కొనసాగుతుండగా నేడు చివరి రోజు అయినందున షేక్ పేట్ లో తలపెట్టిన బూచి స్థాయి ప్రచార ర్యాలీ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి విచ్చేసి కాంగ్రెస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బూతు స్థాయిలో ప్రతి గడప గడపకు వెళ్ళి,కాంగ్రెస్ పార్టీ చేతులు గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్ ని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరుతూ నేరుగా ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అభివృద్ధికి అడ్డంకిగా మారిన టిఆర్ఎస్ పార్టీని, మత విద్వేష ప్రసంగాలతో ఉపన్యాసాలతో శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్న బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గా నికి చెందిన అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని విశ్వాసం కలిగించాలని ఓటర్లను కోరినారు. ఈ ర్యాలీలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, స్థానిక కాంగ్రెస్ నేతలతో పాటు మానకొండూరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, ఓదేలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్నారెడ్డి, నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మొరపెల్లి రమణ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, శ్రీకాంత్, వరహాల చారి, నాంపల్లి తిరుపతి ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఇర్ఫాన్, శ్రీనాథ్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, రెమిడీ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, బండి మల్లేశం, తోర్తి అరవింద్, పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్తుండగా కారు దగ్ధం.. బయటపడ్డ హైదరాబాద్ కుటుంబం



**నవంబర్9 ప్రజావినికిడి,**నాగర్‌కర్నూల్ శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న భక్తులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. వారు ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అది పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, కృష్ణగిరి (ఈగలపెంట) సమీపంలో చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న వారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని చిక్కడపల్లికి చెందిన ఆకుల ప్రణవ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో శ్రీశైలం బయలుదేరారు. ఆయనతో పాటు భార్య, కుటుంబ సభ్యులు జయశ్రీ, తేజశ్రీ, శ్రీవల్లి, వాంగ్మయి ఉన్నారు. వారి వాహనం కృష్ణగిరి గ్రామ సమీపానికి రాగానే ఇంజిన్ నుంచి పొగలు రావడం మొదలైంది. దీన్ని గమనించిన ప్రణవ్‌కుమార్ వెంటనే అప్రమత్తమై కారును రోడ్డు పక్కన ఆపి, కుటుంబ సభ్యులందరినీ కిందకు దించేశారు. వారు కిందకు దిగిన కొద్దిసేపటికే కారు నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే కారు పూర్తిగా కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ఎస్సై జయన్న తెలిపారు.


## చలమల్ల శ్రీనివాస్ కుటుంబానికి సిరిపురం బిజెపి గ్రామ శాఖ తరుపున ఆర్థిక సహాయం



**రామన్నపేట నవంబర్9 ప్రజావినికిడి,:**ఇటీవల కాలంలో చల్లమల్ల శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించిన వార్త తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ దురదృష్టకర సందర్భంలో,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ సానుభూతి తెలియజేస్తు కుటుంబ సభ్యులకు బిజెపి కార్యకర్తలు అభిమానులు పోగుచేసిన 43100/- రూపాయల నగదును బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ళ సంజీవరెడ్డి మునిపంపుల మాజీ ఎంపీటీసీ,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ రామన్నపేట కన్నెకంటి వెంకటేశ్వరాచారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మీనారాయణ,రాపోలు విశ్వనాథం,బడుగు యాదగిరి(అద్వానీ),గుంటోజు కృష్ణమాచారి,అప్పం మురళి,పొట్టబత్తుల వెంకటేష్,అందె నాగమల్లేశ్వరరావు,చల్లమల్ల మల్లేష్,చలమల్ల సత్యనారాయణ, చలమల్ల గణేష్,చలమల్ల నరేష్,తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల అంశంపై పాల్వంచ కార్టూన్..







**రామన్నపేట నవంబర్9 ప్రజావినికిడి,**బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల వద్ద తీవ్రంగా ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సందర్భంగా మరో సమస్యను ( కోతులు ) కూడా ఎత్తి చూపుతూ రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, కవి, ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ వేసిన కార్టూన్ ఆలోచింపజేసేదిగా ఉంది. ముఖ్యమైన ప్రాంతాలైన బడులు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, ఆట సలాలు తదితర జనావాస ప్రాంతాలలో కుక్కలను, నిబంధనల ప్రకారం కట్టడి చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆర్డర్ వేయడం మంచి నిర్ణయమని హరికిషన్ అన్నారు. అదే విధంగా తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో కుక్కల సమస్యతో పాటు కోతుల సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ సమస్యకు కూడా నిబందనల ప్రకారం పరిష్కారం చూపాలని ఈ వ్యంగ్య చిత్రం ద్వారా కోరుతున్నానని సహృదయంతో కోర్టులు ప్రభుత్వాలు తగిన నిష్ణయం తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణలో ఇది కూడా సముచితమైన అంశంగా చూడాలని హరికిషన్ కోరారు.

పాల్వంచ హరికిషన్ కవి, కార్టూనిస్టు రామన్నపేట

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి అరుణాచలం ప్రసాదం అందచేత

**- అందిచిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి**



**యాదాద్రి నవంబర్9 ప్రజావినికిడి,** యాదాద్రి ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన కాంగ్రెసు జిల్లా నాయకులు అరుణాచలం శివస్వామీని దర్శించుకునీ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారు ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యని మర్యాద పూర్వకంగా కలసి అరుణాచలం శివస్వామి వారి ప్రసాదం అందచేసినారు.

## లింగ సమానత్వంపైన ఒకరోజు అవగాహన కార్యక్రమం

**యాదాద్రి నవంబర్9 ప్రజావినికిడి,** యాదాద్రి ఆత్మకూరు (ఎం)మండలంలోని రాయిపల్లి సర్వేపల్లి తిమ్మాపురం గ్రామ ప్రజలకు తేదీ:11/11/ 2025 మంగళవారం రోజున యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామ రైతు వేదికలో బాస్కో సేవా కేంద్రం మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లింగ సమానత్వం పైన ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమాన్ని ఆయాగ్రామల ప్రజలు విజయవంతం చేయాలని నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, అవగాహన కార్యక్రమానికి హాజరైన పైన పేర్కొన్న గ్రామాల వారికి మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# సంజు శాంసన్ ట్రేడ్ పుకార్లపై సీఎస్కే మైండ్ బ్లోయింగ్ రియాక్షన్

ఐపీఎల్ 2026 సీజన్ ముంగిట క్రికెట్ అభిమానుల దృష్టినంతా ఆకర్షిస్తున్న అంశం.. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి ట్రేడ్ అవుతారా లేదా అనేది. ఈ మెగా ట్రేడ్ డీల్‌పై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో, క్రికెట్ వర్గాల్లో ఊహాగానాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అయితే, ఈ మొత్తం చర్చపై చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తాజాగా ఇచ్చిన 'హింట్' ఇప్పుడు వైరల్ అవుతోంది.ట్రేడ్ వార్తలతో హీటెక్కిన వెదర్..ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు నవంబర్ 15 రిటెన్షన్ డెడ్‌లైన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో, సంజు శాంసన్ తనను రాజస్థాన్ రాయల్స్ నుంచి విడుదల చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో, మహేంద్ర సింగ్ ధోనీ వారసుడి కోసం చూస్తున్న సీఎస్కే యాజమాన్యం శాంసన్‌ను ట్రేడ్ ద్వారా తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.కొన్ని నివేదికల ప్రకారం, ఈ ట్రేడ్ డీల్‌లో సీఎస్కే తమ స్టార్ ప్లేయర్‌లలో ఒకరిని రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చేందుకు కూడా సిద్ధమైందని తెలుస్తోంది. ఇందులో రవీంద్ర జడేజా పేరు ప్రముఖంగా వినిపించింది. దీంతో ఈ ట్రేడ్ జరగడం దాదాపు ఖాయమనే ప్రచారం జరిగింది.సీఎస్కే సీఈఓతో సరదా వీడియో.ఈ పుకార్లకు చెక్ పెట్టే ఉద్దేశంలోనో లేక అభిమానులను కాస్త ఆటపట్టించేందుకో కానీ, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఒక ఫన్నీ వీడియోను పోస్ట్ చేసింది.ఈ వీడియోలో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్వయంగా కనిపించారు. ఆయన తమ మస్కట్ 'లియో'తో కలిసి మాట్లాడుతూ, ఇంటర్నెట్‌లో వస్తున్న ట్రేడ్ పుకార్ల గురించి సరదాగా ప్రస్తావించారు. "సోషల్ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం చూస్తే, నన్నే ఏకంగా ప్రీతి జింటా (పంజాబ్ కింగ్స్) కోసం ట్రేడ్ చేస్తారేమో!" అంటూ కాశీ విశ్వనాథన్ నవ్వుతూ చమత్కరించారు.ఈ వీడియో చివర్లో ఒక టెక్స్ట్ మెసేజ్ కూడా ఉంది. అందులో ఇలా రాసి ఉంది: సంజు రాకపై అభిమానుల్లో ఆసక్తి.ఈ సరదా పోస్ట్ ద్వారా సీఎస్కే యాజమాన్యం తమను చుట్టుముట్టిన పుకార్లకు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, ఒక సరదా సంకేతం మాత్రమే ఇచ్చింది. అయితే, ఈ పోస్ట్, ఈ ట్రేడ్ వార్తల్లో ఏదో 'నిజం' ఉందనే భావనను మరింత పెంచింది.ధోనీ వచ్చే సీజన్‌కు కూడా అందుబాటులో ఉంటారని సీఎస్కే సీఈఓ ఇప్పటికే ధృవీకరించినప్పటికీ, భవిష్యత్తు కోసం ఒక వికెట్ కీపర్-బ్యాటర్, కెప్టెన్సీ చేసే అవకాశం ఉన్న ఆటగాడి కోసం సీఎస్కే గట్టి ప్రయత్నాలు చేస్తోందనేది మాత్రం స్పష్టం. సంజు శాంసన్ రాకపై తుది నిర్ణయం నవంబర్ 15 రిటెన్షన్ డెడ్‌లైన్ నాటికి వెలువడే అవకాశం ఉంది.




# టీమిండియాకు 440 వోల్ట్‌ల షాక్

భారత జట్టు 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌లో ఆడాల్సి ఉంది. ఈ ప్రపంచ కప్‌నకు ముందు, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి జట్లతో జట్టు వన్డే, టీ20 సిరీస్‌లను ఆడుతుంది. ఈ కీలక టోర్నమెంట్, సిరీస్‌లతో భారత జట్టు బిజీగా ఉంది. అయితే ఈలోగా, భారత జట్టు రెండు ప్రధాన ఎదురుదెబ్బలను చవిచూడాల్సి వచ్చింది.టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే, టీం ఇండియా ఇద్దరు కీలక ఆటగాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. ఆ ఇద్దరూ కీలక ఆటగాళ్లు ఎవరో ఒకసారి పరిశీలిద్దాం.టీ20 ప్రపంచ కప్‌నకు ముందు టీమిండియాకు 440 వోల్ట్ షాక్.భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ20 సిరీస్ జరగనుంది. ఈ టీ20 సిరీస్ ప్రారంభానికి ముందే, టీం ఇండియా రెండు పరాజయాలను చవిచూసింది. దీంతో టీ20 ప్రపంచ కప్ వంటి ప్రధాన ఈవెంట్‌లో టీం ఇండియా సమతుల్యతను దెబ్బతీస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.టీ20 ప్రపంచ కప్‌నకు ముందు గాయపడిన ఇద్దరు భారత ఆటగాళ్లు.వచ్చే నెల నుంచి భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. కానీ, దానికి ముందు, టీమిండియాలోని ఇద్దరు కీలక ఆటగాళ్ళు, రజత్ పాటిదార్, శ్రేయాస్ అయ్యర్ గాయపడ్డారు.రజత్ పాటిదార్ గురించి చెప్పాలంటే, ఇండియా ఏ, దక్షిణాఫ్రికా ఏ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అతను గాయపడ్డాడు. ఇప్పుడు, నివేదికల ప్రకారం అతను రాబోయే నాలుగు నెలల పాటు ఆటకు దూరంగా ఉంటాడు. అతని గాయం కారణంగా, అతను ఇండియా ఏ, దక్షిణాఫ్రికా ఏ మధ్య జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో పాల్గొనలేకపోయాడు. 2026 నుంచి పాటీదార్ జట్టులోకి రీఎంట్రీ.భారత మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రజత్ పాటిదార్ గురించి చెప్పాలంటే, అతని గాయం చాలా తీవ్రంగా ఉందని చెబుతున్నారు. ఈ కారణంగా, రాబోయే నాలుగు నెలలు అతను తిరిగి రావడం చాలా కష్టం. దీని అర్థం అతను మొత్తం దేశవాళీ క్రికెట్ సీజన్‌కు దూరమవుతాడు. అతను ఇప్పుడు నేరుగా 2026లో తిరిగి వచ్చే అవకాశం ఉంది.శ్రేయాస్ అయ్యర్ కూడా.రజత్ పాటిదార్‌తో పాటు, టీం ఇండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్, వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నారు. శ్రేయాస్ అయ్యర్ పునరాగమనం గురించి ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. టీ20 ప్రపంచ కప్‌ను పరిశీలిస్తే, ఈ రెండు గాయాలు భారత జట్టుకు పెద్ద దెబ్బ2026 టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్ చోటు దక్కించుకుంటారని ఆశలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు వారి గాయాల తర్వాత చాలా కష్టంగా కనిపిస్తోంది.




# యాభై దాటితే శతకం పక్కా వన్డే క్రికెట్‌లో ఈ 'ఐదుగురు' చాలా స్పెషల్



ఫార్మాట్ ఏదైనా సెంచరీ కొడితే ఆ కిక్కే వేరు. వన్డేల్లో అయితే శతక వీరులకు ఓ క్రేజ్ ఉంటుంది. అందుకే మూడంకెల స్కోర్ చేయడాన్ని ఒక అలవాటుగా మార్చుకుంటారు కొందరు. ఒక శతకంతోనే సంతృప్తి చెందకుండా వరుసపెట్టి వంద కొట్టేస్తూ అసాధారణ ఆటగాళ్లుగా కీర్తిని గడిస్తారు. శుభారంభాన్ని యాభైగా.. ఆ ఫిఫ్టీని శతకంగా మలిచే అరుదైన ఆటగాళ్లు కొందరున్నారు. అలాంటి ఐదుగురు క్రికెటర్లలో మన విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో రన్ మెషీన్‌గా, అత్యధిక శతకాల యోధుడిగా ఘనతలు సాధించిన విరాట్.. వచ్చే వరల్డ్ కప్‌లోనూ ఆడితే మరిన్ని రికార్డు బద్ధలవ్వడం ఖాయం. ఫిఫ్టీలను సెంచరీలుగా మలచడంలో దిట్ట అని నిరూపించుకున్న మిగతా నలుగురు ఎవరంటే..?విలువిద్యలో ఏకలవ్యుడు, అర్జునుడు.. వంటి గురి తప్పని వీరుల గురించి చదివాం. యావత్ ప్రపంచానికి వ్యాపించిన క్రికెట్‌లోనూ అలాంటి గురి తప్పని ఆటగాళ్లు కొందరున్నారు. పరుగుల ఖాతా తెరిచి వీళ్లు హాఫ్ సెంచరీ సాధించారంటే.. సెంచరీ గ్యారంటీ అని ఫ్యాన్లు ఫిక్స్ అయి పోతారు. వీరు చెలరేగి ఆడితే దాదాపు తొంభై సందర్భాల్లో యాభై కాస్త వందగా మారాల్సిందే. ఇంతటి ఘనమైన రికార్డు ఏ దిగ్గజ ఆటగాడి పేరు మీదనో ఉందనుకునుకుంటే పొరపడినట్టే. ఎందుకంటే.. వన్డే క్రికెట్‌లో ఈ మధ్యే వెలుగులోకి వచ్చిన స్కాట్లాండ్ క్రికెటర్ పేరిట ఉందీ అరుదైన రికార్డు. అతడి పేరు కైల్ మెక్‌లీడ్‌కుడిచేతి వాటం బ్యాటర్ అయిన మెక్‌లీడ్ వన్డేల్లో సెంచరీల వీరుడిగా పేరొందాడు. ఈ ఫార్మాట్‌లో అతడు అద్భుతమని చెప్పడానికి బ్యాటింగ్ గణాంకలు చూస్తే చాలు. 87 వన్డేలు మాత్రమే ఆడినఈ చిచ్చరపిడుగు పేరిట 13 అర్ధ శతకాలు.. 10 సెంచరీలు ఉన్నాయి. అతడిని యాభై దాటనిస్తే వంద కొట్టేదాకా ఔట్ కాడు. అందుకే మెక్‌లీడ్ 43.48 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, బ్యాటర్ క్వింటన్ డికాక్ పేరిటే రెండో స్థానంలో ఉన్నాడురెండేళ్ల క్రితం వీడ్కోలు నిర్ణయం వెనక్కి తీసుకొని వన్డే ప్రపంచ కప్ ఆడిన డికాక్.. ఇటీవల చెలరేగి ఆడుతున్నాడు. పాకిస్థాన్‌తో వన్డే సిరీస్ రెండో మ్యాచ్‌లో సెంచరీ బాదిన అతడు.. తన శతకాల శాతాన్ని 41.50కి పెంచుకున్నాడు. ప్రస్తుతం ఈ లెఫ్ట్ హ్యాండర్ ఖాతాలో 31 ఫిఫ్టీలు, 22 శతకాలు ఉన్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికాకే చెందిన మాజీ ఆటగాడు హాషీం ఆమ్లా ది మూడో ప్లేస్. ఈ సొగసరి బ్యాటర్ 40.91 శాతం ఉందంటే ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. ఆమ్లా తన కెరీర్లో 39 అర్ధ శతకాలు, 27 సెంచరీలు బాదాడు.కోహ్లీ 40.48 శాతంతోవన్డేల్లో అత్యుత్తమ ఆటగాడిగా చరిత్రకెక్కిన కోహ్లీ 2017, 2018, 2023లో ఆరేసి శతకాలతో వార్తల్లో నిలిచాడు. రెండేళ్ల క్రితం స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు బ్రేక్ చేసిన విరాట్ 40.48 శాతంతో నాలుగో ప్లేస్‌లో నిలిచాడు. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటన చివరి వన్డేలో హాఫ్ సెంచరీ బాదిన కోహ్లీ పేరిట 75 ఫిఫ్టీలు.. 51 సెంచరీలు ఉన్నాయి. ఇక ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ టాప్- 5లో చోటు దక్కింది. ఈ లెఫ్ట్ హ్యాండర్ యాభైలను సెంచరీలుగా మలిచే విషయంలో 40.00 శాతంతో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. విధ్వంసక ఓపెనర్ అయిన వార్నర్ తన కెరీర్లో 33 అర్ధశతకాలు, 22 సెంచరీలు సాధించాడు.

# మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే ఏం జరుగుతుంది




మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి. అలాగే మీ క్రెడిట్ కార్డు.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల అవసరం, ప్రాముఖ్యత చాలా పెరిగింది. క్రెడిట్ కార్డులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే సాధారణ పౌరులు కూడా వీటిని ఎక్కువగా తీసుకుంటున్నారు. భారతదేశంలో క్రెడిట్ కార్డుల వాడకం కూడా నిరంతరం పెరుగుతోంది. %జతీవఎఙ ఖుతీఎ దీఅశ్రీశ్రీ%: ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల అవసరం, ప్రాముఖ్యత చాలా పెరిగింది. క్రెడిట్ కార్డులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే సాధారణ పౌరులు కూడా వీటిని ఎక్కువగా తీసుకుంటున్నారు. భారతదేశంలో క్రెడిట్ కార్డుల వాడకం కూడా నిరంతరం పెరుగుతోంది. అయితే, క్రెడిట్ కార్డులను సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. వాటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ మొత్తాన్ని తిరిగి పొందడానికి బ్యాంకులు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో చాలా మందికి తెలియకపోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం.అయితే, క్రెడిట్ కార్డులను సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. వాటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ మొత్తాన్ని తిరిగి పొందడానికి బ్యాంకులు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో చాలా మందికి తెలియకపోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం.క్రెడిట్ కార్డ్ కలిగి ఉండటం, దానిని సకాలంలో చెల్లించడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, మీ క్రెడిట్ కార్డ్ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల అనేక నష్టాలు ఉంటాయి. మీ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల గణనీయమైన వడ్డీ ఛార్జీలు విధిస్తాయి బ్యాంకులు. ఇది మీ అప్పును పెంచుతుంది. అదనంగా మీ క్రెడిట్ స్కోరు తగ్గుతూనే ఉంటుంది. మీరు చాలా కాలం పాటు మీ కార్డ్ చెల్లింపులను విస్మరిస్తూ ఉంటే మీ కార్డ్ రుణం గణనీయంగా పెరుగుతుంది.క్రెడిట్ కార్డ్ కలిగి ఉండటం, దానిని సకాలంలో చెల్లించడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, మీ క్రెడిట్ కార్డ్ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల అనేక నష్టాలు ఉంటాయి. మీ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల గణనీయమైన వడ్డీ ఛార్జీలు విధిస్తాయి బ్యాంకులు. ఇది మీ అప్పును పెంచుతుంది. అదనంగా మీ క్రెడిట్ స్కోరు తగ్గుతూనే ఉంటుంది. మీరు చాలా కాలం పాటు మీ కార్డ్ చెల్లింపులను విస్మరిస్తూ ఉంటే మీ మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకుండానే బ్యాంకులు తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి థర్డ్ పార్టీ రికవరీ ఏజెంట్లను నియమించుకోవచ్చు. ఈ రికవరీ ఏజెంట్ల ప్రవర్తన సాధారణంగా దుర్వినియోగంగా ఉంటుంది. ఇది సమాజంలో మీ ప్రతిష్టను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకుండానే బ్యాంకులు తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి థర్డ్ పార్టీ రికవరీ ఏజెంట్లను నియమించుకోవచ్చు. ఈ రికవరీ ఏజెంట్ల ప్రవర్తన సాధారణంగా దుర్వినియోగంగా ఉంటుంది. ఇది సమాజంలో మీ ప్రతిష్టను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. రికవరీ ఏజెంట్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, చట్టపరమైన చర్యకు నోటీసు జారీ చేయడం ద్వారా బ్యాంక్ బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నిస్తుంది. ఈ చర్య విఫలమైతే బ్యాంక్ మీపై దావా వేయవచ్చు. అలాగే మీ ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఆర్డర్ కోరవచ్చు.రికవరీ ఏజెంట్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, చట్టపరమైన చర్యకు నోటీసు జారీ చేయడం ద్వారా బ్యాంక్ బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నిస్తుంది. ఈ చర్య విఫలమైతే బ్యాంక్ మీపై దావా వేయవచ్చు. అలాగే మీ ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఆర్డర్ కోరవచ్చు. మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి.

# ఆ ఇన్వెస్టర్లు జాక్‌పాట్ కొట్టేశారు కేవలం 10 నెలల్లోనే అదృష్టం తెచ్చిపెట్టిన 5 స్టాక్‌లు




ఇప్పటివరకు భారత స్టాక్ మార్కెట్ "కూల్"గానే ఉంది. నిఫ్టీ 50 ఇప్పటివరకు 7 శాతం లాభప డింది. బిఎస్ఇ సెన్సెక్స్ 6 శాతం పెరిగింది. మార్కెట్ పుంజుకోకపోయినా కొన్ని స్మాల్-క్యాప్ స్టాక్స్ ముందంజలో ఉన్నాయి. ఈరోజు, అలాంటి ఐదు స్టాక్‌ల గురించి తెలుసు కుందాం. ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లు 3,400 శాతం వరకు రాబడితో పెట్టుబడిదా రులను ఆశ్చర్యపరిచాయి. ప్రత్యేకత ఏమిటంటే ఈ ఐదు మల్టీబ్యాగర్ స్టాక్‌లు రూ. 200 కంటే తక్కువ ధరకే ఉండటం వల్ల అన్ని రకాల పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటాయి. వాటి అద్భుతమైన రాబడి అందరి దృష్టిని ఆకర్షి ంచింది. వాటిలో పెట్టుబడి పెట్టిన వారు జాక్ పాట్ కొట్టేశారు.2025లో బలమైన రాబడిని అందించే స్మాల్-క్యాప్ స్టాక్‌లలో స్వదేశీ ఇండ ట్రీస్ అండ్ లీజింగ్ లిమిటెడ్ అగ్రస్థానంలో ఉంది. ఈ మల్టీ-బ్యాగర్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,459 పాయింట్లు పెరిగింది. సంవత్సరం కేవలం రూ.2.92తో ప్రారంభమైన దీని ధర ఇప్పుడు రూ.103.95 కి పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ స్టాక్ 1.99% అధికంగా ముగిసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో శ్రీ చక్ర సిమెంట్ లిమిటెడ్ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీగానే లాభపడ్డారు. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ 2025లో ఇప్పటివరకు 2,184% లాభపడింది. జనవరి 2025లో రూ.3.46గా ఉన్న స్టాక్ ధర ఇప్పుడు రూ.79.06కి పెరిగింది. శుక్రవారం స్టాక్ 5% క్షీణించి ముగిసింది.ఈ సంవత్సరం ఎలైట్‌కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ స్టాక్ కూడా బలమైన రాబడిని అందిస్తోంది. ఇది 2025 నాటికి పెట్టుబడిదారులకు ఇప్పటికే 1,490% తిరిగి ఇచ్చింది. పది నెలల క్రితం, స్టాక్ ధర రూ.10.37గా ఉంది. ఇప్పుడు అది రూ.164.95కి పెరిగింది. ఈ కంపెనీ పొగాకు, సిగరెట్ ఉత్పత్తులను తయారు చేసి వ్యాపారం చేస్తుంది. టెక్ కంపెనీ ఐస్ట్రీట్ నెట్‌వ ర్క్స్ లిమిటెడ్ స్టాక్ కూడా సూపర్ మల్టీబ్యాగర్ అని నిరూపించింది. ఇది 2025లో ఇప్పటివరకు 1,424% రాబడిని అందించింది. జనవరి 1, 2025న దీని ధర రూ.4.07గా ఉంది. ఇప్పుడు అది రూ.62.03కి పెరిగింది. శుక్రవారం స్టాక్ 4.99% లాభపడి ముగిసింది.రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్, నిర్మాణ సంస్థ అరుణిస్ అబోడ్ లిమిటెడ్ షేర్లలో పెట్టుబడిదారులు భారీగా సంపదను ఆర్జించారు. ఈ సంవత్సరం రూ.7.81 వద్ద ప్రారంభమైన ఈ స్టాక్ ఇప్పుడు దాదాపు 1,200 శాతం పెరిగి రూ.101 వద్ద ట్రేడవుతోంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.516 కోట్లు, శుక్రవారం నాడు ఈ స్టాక్ 4.44 శాతం లాభంతో ముగిసింది.(నిరాకరణ: ఇక్కడ అందించిన సమాచారం స్టాక్ పనితీరుపై ఆధారపడి ఉంటుంది. స్టాక్ మార్కెట్లో మార్కెట్ రిస్క్‌కు లోబడి ఉంటుంది. అందుకే పెట్టుబడి పెట్టే ముందు సర్టిఫైడ్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# మధ్య తరగతిని నాశనం చేస్తున్న ఒక్క అలవాటు




ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో ఇల్లు కొనాలనే కల ఖరీదైనదిగా మారింది. ఇక్కడి ఆస్తులు చాలా ఖరీదైనవిగా మారాయి. వాటిని కొనడం సామాన్యులకు అసాధ్యంగా మారిపోతుంది. ఈ ఖరీదైన ఆస్తులను కొనుగోలు చేయడం, రుణాలు తీసుకోవడం, వాయిదాలు చెల్లించకపోవడం వల్ల వారి జీవితాలు నాశనమవుతున్నాయి. ఆర్థికవేత్త సుజయ్ దీని గురించి హెచ్చరించారు. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం ఖరీదైనది. ఇల్లు సంపద సంపాదించడానికి మార్గం కాదని సుజయ్ పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లోని భారతీయులు ఇల్లు కొనడం కంటే ఇల్లు అద్దెకు తీసుకోవడం ఎక్కువ లాభదాయకం. ఆస్తి కొనడం అంటే ధనవంతులు కావడం అనే భావన చెదిరిపోయిందని సుజయ్ తెలిపారు. ఆదాయాలతో పోలిస్తే ఆస్తులు ఖరీదైనవి.సుజయ్ ప్రకారం.. నేడు ముంబైలో 2 %దీఎఖ% ఫ్లాట్ ధర రూ.2 నుండి 2.2 కోట్ల మధ్య ఉంటుంది. బెంగళూరులో ధర దాదాపు రూ. 1.2 నుండి 1.4 కోట్లు. ఈ ఇతర నగరాల్లో ఒక కుటుంబం వార్షిక ఆదాయం రూ.20 నుండి 30 లక్షలు మాత్రమే. అందువల్ల ఇంటి ధర కుటుంబ ఆదాయం కంటే 8 నుండి 12 రెట్లు ఎక్కువ.హోమ్ లోన్ ఈఎంఐలపై సుజయ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గృహ రుణ వాయిదాలు ఒక ఉచ్చు అని ఆయన పేర్కొన్నారు. వారిలో ఎక్కువ మంది ఈ ఉచ్చులో చిక్కుకున్నారు. ముంబైలో రూ.2 కోట్ల విలువైన ఫ్లాట్ కోసం, నెలకు రూ.1.4 లక్షల కంటే ఎక్కువ ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కుటుంబం మొత్తం ఆదాయంలో ఈఎంఐల వాటా 50 నుండి 70 శాతం వరకు పెరుగుతుందని సుజయ్ పేర్కొన్నారు. మధ్యతరగతి వారు ఈ ప్రమాదాన్ని నివారించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థికవేత్తలు, ఆర్థిక సలహాదారులు ఎల్లప్పుడూ ఇంటి అద్దె లేదా ఈఎంఐలు మీ ఆదాయంలో 30 శాతం మించకూడదని సలహా ఇస్తారని ఆయన ఎత్తి చూపారు.

# మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పిన రామ్ గోపాల్ వర్మ



టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇప్పుడు తన శివ సినిమా రీ రిలీజ్ ప్రమోషన్లలో బిజి బిజీగా ఉంటున్నాడు. అక్కినేని నాగార్జునను స్టార్ హీరోగా మార్చేసిన ఈ సినిమా నవంబర్ 14న మళ్లీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మేరకు నాగార్జునతో పాటు డైరెక్టర్ ఆర్జీవీ కూడా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇక టాలీవుడ్ హీరోలు కూడా శివ-4%౧% సినిమా రిలీజ్ ను పురస్కరించుకుని ఆల్ద బెస్ట్ చెప్తూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్ తదితర స్టార్ హీరోలు ఇప్పటికే వీడియోలు వదిలారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా శివ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. 'శివ సినిమా చూసి నేను పూర్తిగా ఆశ్చర్యపోయాను. అది సినిమా కాదు. ఒక విప్లవం. ఒక ట్రెండ్ సెట్టర్. శివ తెలుగు సినిమాకు కొత్త నిర్వచనం చెప్పింది. ఒక కొత్త ఒరవడికి నాంది పలికింది. ఆ సైకిల్ చైన్ సీన్ అయితే ఇప్పటికీ జనాల మనసుల్లో అలాగే నిలిచిపోయింది. నాగార్జున ఇంటెన్స్ యాక్టింగ్, ఎనర్జీ ఫెంటాస్టిక్. అమల, రఘువరన్.. ప్రతి ఒక్కరూ ప్రతి ఫ్రేమ్‌కి ప్రాణం పోశారు. ఈ మూవీ రీ-రిలీజ్ అవుతుందని తెలిసి సంతోషించాను. నేటి తరానికి ఈ సినిమా గురించి తెలుసుకోవాలి. ఇదో టైమ్ లెస్ ఫిల్మ్.. రామ్ గోపాల్ వర్మ విజన్, కెమెరా యాంగిల్స్ చాలా కొత్తగా అనిపించాయి. ఈ యువ దర్శకుడు, తెలుగు సినిమా భవిష్యత్ అని అనిపించింది. హ్యాట్సాఫ్ టు రామ్ గోపాల్ వర్మ.. తెలుగు సినిమా ఉన్నంత కాలం శివ, చిరంజీవిలా చిరకాలం ఉంటుంది..' అంటూ విషెస్ చెప్పారు చిరంజీవి. ఇప్పుడు ఇదే వీడియోపై డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. చిరంజీవి వీడియోను ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేసిన ఆర్జీవీ.. 'థ్యాంక్యూ చిరంజీవి గారు.. ఈ సందర్భంగా మీకు క్షమాపణలు చెబుతున్నా.. అనుకోకుండా నా మాటలు, చేతలు మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించండి.. మీ పెద్ద మనసుకి థ్యాంక్స్' అంటూ రాసుకొచ్చాడు. కాగా గతంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవిలను ఉద్దేశిస్తూ పలు సైటైర్లే వేశారు రామ్ గోపాల్ వర్మ. ముఖ్యంగా పవన్ కల్యాణ్ పై తరచూ విమర్శనాస్త్రాలు సంధించారు. అయితే ఇవేవీ మనసులో పెట్టుకోకుండా శివ రీ రిలీజ్ నేపథ్యంలో చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ వీడియో రిలీజ్ చేశారు చిరంజీవి. ఈ నేపథ్యంలో చిరంజీవికి క్షమాపణలు చెప్పాడు రామ్ గోపాల్ వర్మ.

# ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో




టాలీవుడ్‌లో ఘట్టమనేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని ప్రస్తుతం మహేష్ బాబు కొనసాగిస్తుండగా, ఇప్పుడు ఆ కుటుంబం నుంచి మరో వారసుడు సినీ రంగంలో అడుగుపెడుతున్నారు. మహేష్ బాబు అన్నయ్య, దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. ఆదివారం ఈ కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. సీనియర్ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, %్రా%. కిరణ్ నిర్మాణంలో 'చందమామ కథలు పిక్చర్స్' అనే కొత్త బ్యానర్ పై ఈ చిత్రం తెరకెక్కనుంది. '%=ఠ%100' వంటి రా రస్టిక్ చిత్రంతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారుసినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో తిరుపతి విజువల్స్ ఉండటంతో ఈ కథ ఆ ప్రాంతం చుట్టూ తిరుగుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. జయకృష్ణ లుక్ కూడా ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కొడుకు గౌతమ్ సినీ ఎంట్రీ ఎప్పుడన్న దానిపై అభిమానులు ఎదురుచూస్తున్న తరుణంలో, ఆయన మేనల్లుడు జయకృష్ణ ముందుగా హీరోగా రంగప్రవేశం చేయడం ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌గా మారింది. జయకృష్ణ తండ్రి రమేష్ బాబు కూడా గతంలో అనేక చిత్రాల్లో హీరోగా నటించి మంచి గుర్తింపు పొందారు. ఆయన 2022లో మరణించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ఘట్టమనేని వారసత్వాన్ని కొనసాగించబోతుండగా, ఈ కొత్త హీరోపై ఘట్టమనేని అభిమానులంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాగా, అజయ్ భూపతి ఆర్ఎక్స్ 100 సినిమాతో దర్శకుడిగా పరిచయమై, ఈ సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు . రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాతో అజయ్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న అజయ్ భూపతి మహాసముద్రం అనే సినిమా చేసిన ఆశించినంత ఫలితం ఇవ్వలేదు. ఆతర్వాత మంగళవారం అనే సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. అజయ్ తెరకెక్కించిన ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటించింది. ఇక ఇప్పుడు జయకృష్ణను హీరోగా పెట్టి సినిమా చేస్తుండగా, ఈ సినిమాకు శ్రీనివాస మంగాపురం అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తుంది. త్వరలో దీని పై అధికారిక ప్రకటన విడుదల కానుందని అంటున్నారు

# ఆ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే



టాలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయంతో ఎంతో మంది మదిని దోచుకునే ఈ చిన్నది, తాజాగా చీరలో తన అదంతో అందరి మనసు దోచుకుంటుంది . ట్రెడిషనల్ లుక్‌లో తనక్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది. ఇక పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఇక పెళ్లి సరడమూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవకాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలిఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది. అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

# ఆ సినిమాతో నా చదువు ఆపేయాల్సి వచ్చింది

ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది ఈ వయ్యారి. ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యిందిఎతీ. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటన తో కట్టిపడేసింది. కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టా్ర హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టా్ర హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది. ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది. అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది. అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది.



# బిగ్ బాస్ హౌస్‌లో ఊహించని ట్విస్ట్.. స్వయంగా వైదొలిగిన రాము



ప్రముఖ రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 9వ వారం ఎలిమినేషన్ ప్రక్రియ ఉత్కంఠగా సాగుతున్న తరుణంలో, కంటెస్టెంట్ రాము రాథోడ్ స్వచ్ఛందంగా షో నుంచి వైదొలిగారు. ఈ వారం అత్యల్ప ఓట్లు పోలైన సాయి శ్రీనివాస్ ఎలిమినేట్ అవుతాడని అందరూ భావిస్తున్న సమయంలో రాము నిష్క్రమణ పెద్ద ట్విస్ట్‌గా మారింది.

గత కొన్ని వారాలుగా రాము ఆటలో చురుకుగా పాల్గొనడం లేదు. నామినేషన్లలో వాదనలకు దిగకుండా, తానే వెళ్ళిపోతానంటూ డల్‌గా ఉంటున్నాడు. ఈ క్రమంలో శనివారం ఎపిసోడ్‌లో హోస్ట్ నాగార్జున ఇదే విషయాన్ని ప్రస్తావించారు. కుటుంబ సభ్యులు గుర్తొస్తున్నారా అని అడగ్గా, రాము తనదైన శైలిలో పాట రూపంలో సమాధానమిచ్చాడు. 'బాధయితోందే యాదిలో మనసంతా.. మస్తు బరువైతోందే అమ్మ యాదిలో మనసంతా' అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. "చిన్నప్పుడు మా అమ్మానాన్న పని కోసం వేరే ఊరికి వెళ్లారు. దాదాపు 5-6 ఏళ్లు వారికి దూరంగా ఉన్నాను. ఇప్పుడు జీవితంలో అంతా కుదురుకుంది. వారిని చూసుకుందామనుకునే సమయంలో మళ్లీ ఇన్ని రోజులు దూరంగా ఉన్నాను" అని రాము తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అతని మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న నాగార్జున, బిగ్ బాస్ గేట్లు తెరవాలని ఆదేశించారు. బయటకు వెళ్లే అవకాశం ఇవ్వగా, "వెళ్తాను సర్" అని రాము చెప్పడంతో అతని ప్రయాణం ముగిసింది. ప్రస్తుతం 9వ వారం నామినేషన్స్‌లో సంజన, సుమన్ శెట్టి, భరణి, కల్యాణ్, రాము, సాయి శ్రీనివాస్, తనూజ ఉన్నారు. శుక్రవారం రాత్రితో ముగిసిన ఓటింగ్ ప్రకారం సాయి శ్రీనివాస్ చివరి స్థానంలో నిలిచాడు. అయితే, రాము సెల్ఫ్ ఎలిమినేట్ కావడంతో ఈ వారం మరొక ఎలిమినేషన్ ఉంటుందా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. చాలావరకు రాము నిష్క్రమణతో ఈ వారం ఎలిమినేషన్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉందని, దీంతో సాయి శ్రీనివాస్ సేఫ్ అయినట్లేనని తెలుస్తోంది.

# స్టార్ హీరోలు లేరు స్పెషల్ సాంగ్స్ లేవు దేశంలోనే దుమ్మురేపిన వెబ్ సిరీస్



కొత్త కొత్త సినిమాలు, రకరకాల భాషల్లో అందుబాటులో ఉన్నాయి. అలాగే తెలుగులో డబ్ అవుతున్న సినిమాలు కూడా పదుల సంఖ్యలో ఉన్నాయి. ఓటీటీలో సూపర్ హిట్ సినిమాలతో పాటు అదిరిపోయే వెబ్ సిరీస్ లు కూడా ప్రేక్షకులను అలరిస్తున్నాయి. థియేటర్స్ లో విడుదలైన సినిమాలు నెల రోజులకు ఓటీటీల్లో విడుదలై పేక్షకులను అలరిస్తున్నాయి. ఇక సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తుంటే.. వెబ్ సిరీస్ లు కూడా ఓటీటీల్లో అదరగొడుతున్నాయి. ఓటీటీలో ఇప్పటికే చాలా వెబ్ సిరీస్ లు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. స్టార్ హీరోలు కూడా వెబ్ సిరీస్ ల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకునే వెబ్ సిరీస్ మాత్రం చాలా డిఫరెంట్. బాలయ్యకు లవర్‌గా, తల్లిగా నటించిన యంగ్ హీరోయిన్ ఎవరో తెలుసా. ఇండియాలోనే ఎక్కువ మంది చూసిన సిరీస్ ఇది. ఈ వెబ్ సిరీస్ లో పెద్ద పెద్ద స్టార్స్ లేరు.. కానీ ఓటీటీలో టాప్ లో ఉంది ఈ సిరీస్. ఇంతకూ అది ఏంటంటే.. ఈ వెబ్ సిరీస్ ఓ కోర్టు డ్రామా.. ఎపిసోడ్ ఎపిసోడ్ కు ఊహించని ట్విస్ట్ లు ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ పై కూర్చోబెడతాయి. 2025లో ఇండియాలో ఎక్కువ పేక్షకులు చూసిన సిరీస్ గా నయా రికార్డ్ క్రియేట్ చేసింది ఈ సినిమా. ఈ వెబ్ సిరీస్ ఏకంగా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లతో టాప్ ప్లేస్ లో చోటు సంపాదించుకుంది. ఇంతకూ ఈ వెబ్ సిరీస్ ఎదో కాదు. బాలీవుడ్ లో తెరకెక్కిన క్రిమినల్ జస్టిస్: ఎ ఫ్యామిలీ మ్యాటర్. ఈ సిరీస్ లో పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో నటించారు. ఓర్మాక్స్ మీడియా టాప్ 50 స్ట్రీమింగ్ ఒరిజినల్స్ లిస్ట్ లో క్రిమినల్ జస్టిస్ టాప్ లో ఉంది. ఈ కోర్టు డ్రామా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లను ఆకట్టుకుంది. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికీ ఈ వెబ్ సిరీస్ ను ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు. తెలుగులోనూ ఈ సిరీస్ అందుబాటులో ఉంది. ఈ సిరీస్ తర్వాత పంచాయత్ సీజన్ 4' 23.8 మిలియన్ల యూజర్లతో, బాబీ డియోల్ నటించిన ఏక్ బద్నామ్ సీజన్ 3 పార్ట్ 2' 27.1 మిలియన్ల వ్యూయర్స్ తో టాప్ లో ఉన్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613